విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 20, సెప్టెంబర్ 2025

జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సునీల్ షెరాన్ మర్యాద పూర్వకంగా కలిశారు.

బ్యాంకు ఆస్తుల పరిరక్షణపై మాక్ డ్రిల్

విశాలాంధ్ర-పాణ్యం: మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ కార్యాలయంలో స్టేట్ బ్యాంక్ అధికారులు శుక్రవారం ఉదయం మాక్ డ్రిల్ నిర్వహించారు. దోపిడీ దొంగలు బ్యాంకులో చొరబడి ఆకస్మికంగా బెదిరింపులు, దొంగతనాలకు పాల్పడి దాడులు చేస్తే ఎలా ఎదుర్కోవాలి, బ్యాంక్ ఆస్తులను ఎలా కాపాడాలని అంశాలపై మాక్ డ్రిల్ చేశారు. ప్రతినిత్యం బ్యాంక్ కస్టమర్స్ తోటి రద్దీగా ఉంటుంది. అలాంటి సమయాల్లో ప్రతికూల పరిస్థితులు ఏర్పడితే ఎలా తిప్పికొటాలనే విషయాలపై బ్యాంకు సిబ్బందికి, బ్యాక్ కస్టమర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ సెక్యూరిటీ ఆఫీసర్ మేనేజర్ సుభాష్ శర్మ, ఫైర్ ఆఫీసర్ చాకో, స్టేట్ బ్యాంక్ మేనేజర్ అంజన్ కుమార్, ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి, బ్యాంకు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: మండల కేంద్రంలోని అన్ని గ్రామాలకు శనివారం ఉదయం9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ గాజుల హుస్సేన్ బాష శుక్రవారం తెలిపారు. ప్రతినెల మూడో శనివారం విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విధుత్కు అంతరాయం ఉంటుందని ఆయన అన్నారు. రైతుల వ్యవసాయానికి త్రీఫేస్ కరెంటు ఉదయం 3 గంటల నుండి 9 గంటల వరకు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిలిపిస్తున్నామన్నారు. మండలంలోని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ప్రభుత్వాసుపత్రిలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర - నందికొట్కూరు : మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మారుతి నగర్ కౌన్సిలర్ లాలు ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నందు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి రోగులకు బాలింతలకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేయడం జరిగింది. దాసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గంలో ఊరూరా సిమెంట్ రోడ్లు నీటి కుళాయిలు అభివృద్ధి చేసిన ఘనత బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. పార్టీలక తీతంగా నిరుపేదలను ఆర్థికంగా ఆదుకొని ప్రజాసేవ చేస్తూ అన్ని వర్గాలను చేరదీయడం జరిగిందన్నారు. పల్లె రఘురాం రెడ్డి, బంగారు వెంకటేశ్వర్లు, చాంద్బాషా, ఉస్మాన్ బేగ్, సప్లయర్ సత్యం, మోటు మురళీమోహన్ రెడ్డి అబ్దుల్ సుకుర్, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఓటీపీ విధానాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె (పెన్ డౌన్) శుక్రవారం రెండో రోజుకు చేరుకుంది. స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా స్టాంప్ రైటర్స్ అండ్ వెండర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్సులు ఫరూక్, రమేష్ లు మాట్లాడుతూ తమ పనులకు స్వస్తి పలికి పెన్ డౌన్ ప్రకటించి సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రభుత్వం అనుసరిస్తున్న 2.0 విధానంలోని ఆధార్ ఓటిపి, మొబైల్ ఓటిపి, పిడీఎఫ్ ఫీడింగ్ సమస్యలు, ప్రైవేట్ అటెండెన్స్ వగైరా సమస్యల వల్ల ప్రజల రిజిస్ట్రేషన్ వ్యవహారాలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని డిమాండు చేస్తూ నంద్యాల జిల్లాకు చెందిన యావత్తు దస్తావేజు లేఖర్లు సమ్మెను చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా కూడా స్టాంప్ వెండర్లు సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇందుకు పట్టణ, గ్రామ ప్రజలు సహకరించవలసినదిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు మాలిక్, శివరాం, సుబ్రహ్మణ్యం, ప్రసాద్, భాష, ఆది నారాయణ రెడ్డి, హుసేన్, హబీబ్, నాగలక్ష్మి దేవి, సత్యం, అస్లాం, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్య పరిరక్షాన్ని పరిరక్షనే ధ్యేయం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మహిళల ఆరోగ్య పరిరక్షనే ధ్యేయంగా స్వస్థ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వైద్యాధికారి ఫరూక్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య సిబ్బంది మహిళకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అసంక్రమణ వ్యాధులకు గుర్తించి వారికి ముందస్తు వైద్యం అందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆర్థికంగా, ఆరోగ్యవరంగా శక్తివంతంగా ఉంటుందన్నారు. 132 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. క్షయ వ్యాధి పర్యవేక్షకుడు పవన్, ఆరోగ్య పర్యవేక్షకురాలు ప్రసన్నకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాములపాడు: మండల కేంద్రంలో నందికొట్కూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు నందికొట్కూరు నియోజవర్గ యువ నాయకుడు, టెలికాం అడ్వైజ్ కమిటీ మెంబర్ కురువ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భారీ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ కురువ వెంకటే శ్వర్లు, నారాయణ, అన్వర్, వెంకటస్వామి, ఈశ్వర్, బీరయ్య పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యల పరిష్కారం చేసేంతవరకు పోరాటం ఆగదు

విశాలాంధ్ర - పాములపాడు: వీఆర్ఏలకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించేంతవరకు పోరాటం కొనసాగిస్తామని వీఆర్ఏల తరుపున ఏఐటీయూసీ నిలుస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు హెచ్చరించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏల నిరసన కార్యక్రమానికి మద్దతుగా రమేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలు అనేక ఏళ్లుగా కనీస వేతనం లేక గ్రామీణ ప్రాంతాల్లో అటవీ ప్రాంతాల్లో అనేక ఇబ్బందులకు గురై పని చేస్తున్నారని వారి సంక్షేమానికి పాటుపడడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని వారన్నారు. ఇప్పటికే అనేక రూపాల్లో ఆందోళనలు చేసినప్పటికీ వారి సమస్యలు ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి అన్నారు. వారికి కనీస వేతనం రూ.26 వేలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వీఆర్ఏలను వీఆర్వోలుగా ప్రమోట్ చేసి వారి అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. అన్ని రంగాల్లో పని చేస్తున్న రెవెన్యూ డిపార్ట్మెంట్ వాళ్లకి ప్రమోషన్లు ఉన్నాయి తప్ప వీఆర్ఏలకు లేవన్నారు. వీఆర్ఏల సమస్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించాలన్నారు అధికార ప్రతిపక్ష పార్టీలు వీరి సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా ఉన్నాయని వీరి సమస్యలు పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిసామని, అవసరమైతే చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వీఆర్ఏల సంఘం నాయకులు రమేషు నాగరాజు దేవన్న తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపైనే వాహనాల పార్కింగ్

బ్యాంకుల వద్ద కరువైన పార్కింగ్ స్థలం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ఎస్బిఐ, ఏపీజీబీ బ్యాంకుల వద్ద వాహనాల పార్కింగ్ స్థలం లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. బ్యాంకులకు వచ్చే ఖాతాదారులు తమ వాహనాలను ఎన్‌హెచ్ 544డీ రహదారిపై పార్కింగ్ చేస్తుండడంతో కొన్నిసార్లు వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతున్నది. మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ కేంద్రాలు జాతీయ రహదారి లో పక్కపక్కనే ఉన్నాయి. రెండు బ్యాంకులకు ప్రతిరోజు మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలోని వందలాది మంది ఖాతాదారులు బ్యాంకు పనుల నిమిత్తం ద్విచక్ర వాహనాలు, కార్లలో వస్తుంటారు. రెండు బ్యాంకుల వద్ద వాహనాల పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో వాహనాలను ఎక్కడ నిలపాలో తెలియక ప్రధాన రహదారిపై నిలుపుతున్నారు. రెండు బ్యాంకుల కార్యాలయాల అధికారులు కనీసం వాహనాల పార్కింగ్ స్థలం కూడా ఏర్పాటు చేయక పోవడంతో విమర్శలు వెలువెత్తుతున్నాయి. బ్యాంకులో పనిచేసే ఉద్యోగులు సిబ్బంది కూడా కొన్నిసార్లు ప్రధాన రహదారిపైనే తమ వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. లక్షలాది రూపాయలు లావాదేవీలు జరిగే బ్యాంకుల వద్ద కనీసం పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయలేదు. ప్రధాన రహదారిపై వెళ్లే వాహనాలకు అడ్డంకిగా మారుతున్న పట్టించుకోవడం లేదు. ఖాతాదారుల వాహనాలకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బెత్తం వాడితే చర్యలే..

విశాలాంధ్ర - చాగలమర్రి : పాఠశాలలలో విద్యార్థులను దండించడం కోసం బెత్తం పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా డిప్యూటీ డీఈఓ శంకర్‌వర ప్రసాద్ హెచ్చరించారు. పట్టణంలోని సెయింట్‌ఆన్స్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి అలీ అక్బర్‌పై విచక్షణారహితంగా ఓ ఉపాధ్యాయిని దాడి చేయడంపై డిప్యూటీ డిఈఓ శుక్రవారం విచారణ చేపట్టారు. స్థానిక పాఠశాలకు చేరుకున్న డిప్యూటీ డీఈఓ పదో తరగతి విద్యార్థిని విద్యార్థులను విచారణ చేపట్టారు. ప్రతి విద్యార్థి ఈనెల 15న జరిగిన దాడి ఘటనపై మీకు తెలిసిన పూర్తి సమాచారాన్ని లేక పూర్వకంగా రాసి ఇవ్వాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న అదే పాఠశాలలో పదో తరగతి చదువుతున్న అలీ అక్బర్ అనే విద్యార్థిపై పాఠశాలలోని పదో తరగతికి బోధన చేయని ఉపాధ్యాయిని ఆ తరగతికి సంబంధం లేని ఉపాధ్యాయిని ఇంచార్జీగా వచ్చి విద్యార్థిని విచక్షణారహితంగా కొట్టడం జరిగిందని తేలిందన్నారు. విద్యార్థిని కొట్టే క్రమంలో చేయి తీసాడన్న ఆగ్రహంతో విద్యార్థిని కొట్టడం చాలా బాధాకరమన్నారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కడప ఆర్జేడీ తమకు తెలియజేశారన్నారు. ఈ ఘటనపై పూర్తి విచారణ నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారి కడప ఆర్జేడీ కి జిల్లా కలెక్టర్కు నివేదించడం జరుగుతుందన్నారు. స్థానిక పాఠశాలలో జరిగిన ఘటనపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాల వసతులు స్థాయిని బట్టి ఫీజులు వసూలు ఉంటుందని, అలా కాదని ప్రైవేట్ యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. నంద్యాల ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవికాంత్ బాబు, కాశన్నలు స్థానిక పాఠశాలలో విచారణ చేపట్టారు. విద్యార్థిపై దాడి ఘటనపై పూర్తి నివేదికను జిల్లా అధికారులకు తెలియజేస్తామని వారు వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓలు అనురాధ, న్యామతుల్లా పాల్గొన్నారు.

జాతీయ కబడ్డీ పోటీలకు విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-పాణ్యం : మండల పరిధిలోని నెరవాడ సమీపంలోని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి వైష్ణవి సౌత్ జోన్ జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18న నిర్వహించిన జేఎన్టీయూ పరిధిలోని ఏఎల్‌టిఎస్ ఇంజనీరింగ్ కళాశాల అనంతపురంలో నిర్వహించిన కబడ్డీ ఎంపిక పోటీల్లో కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం ఈసీఈ విభాగానికి చెందిన వైష్ణవి అత్యంత ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ చంద్రారెడ్డి తెలిపారు. ఎంపికైన క్రీడాకారిని సెంట్రల్ యూనివర్సిటీ చెన్నైలో నిర్వహించే సౌత్ జోన్ జాతీయ కబడ్డీ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల ఎండీ శివరాం గారు కళాశాల ఈసీఈ విభాగాధిపతి మల్లికార్జున రావు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సుబ్రహ్మణ్యం అభినందించారు

ఉపాధ్యాయినికి డాక్టరేట్ పట్టా

విశాలాంధ్ర - వెలుగోడు: వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న షహనాజ్ బేగంకు గణితంలో పీహెచ్‌డీ పట్టా పొందడం పట్ల ప్రధానోపాధ్యాయులు వి.మాలిక్ ఖాన్, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సహకోశాధికారి కృష్ణార్జున రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, ఆపస్ మండల నాయకులు అభినందనలు తెలిపారు. షహనాజ్ బేగం ప్రొఫెసర్ డా.శ్రీనివాసరెడ్డి గైడెన్స్‌లో యోగివేమన విశ్వ విద్యాలయం నుండి గణితంలో ఎఫెక్ట్ ఆఫ్ విస్కోసిటీ యాక్టివేషన్ ఎనర్జీ ఆన్ కన్వెక్టివ్ హీట్ ట్రాన్స్‌ఫర్ ఆఫ్ నానో ఫ్లూయిడ్స్ అనే అంశంపై పరిశోధనలు చేసినందుకుగాను పీహెచ్డీ లభించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ వారిని ఘనంగా సన్మానించారు.పాఠశాల ఉపాధ్యాయులు మొయినుద్దీన్, లక్ష్మీనరసింహులు, జగదీశ్వరి, ఆపస్ నాయకులు నాగ సుబ్బ నాయక్, పార్థసారథి రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా భూమా కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలో శుక్రవారం రాష్ట్ర వైసీపీ కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. భూమా కిషోర్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, అభిమానుల సమక్షంలో భూమా కిషోర్ రెడ్డి కేక్ కట్ చేశారు. పలువురు నాయకులు అభిమానులు ఆయనను గజమాలతో సత్కరించారు. కిషోర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని తలసేమియా చిన్నారులు, గర్భిణీ స్త్రీల కోసం రక్తదానం ఏర్పాటు చేశారు. రక్తదానం చేసిన రక్తదాతలు అందరికీ భూమా కిషోర్ రెడ్డి సర్టిఫికెట్లను అందజేశారు. గర్భిణీ స్త్రీలు తల సేమియా చిన్నారుల కోసం సేకరించిన రక్తాన్ని నంద్యాల బ్లడ్ సెంటర్ నిర్వాహకులకు అందజేస్తున్నట్టు భూమా కిషోర్ రెడ్డి తెలిపారు.

రైతులకు అరటి పంటలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ప్యాపిలి : మండల పరిధిలోని శుక్రవారం పిఆర్ పల్లి గ్రామంలో మహానంది సీనియర్ అధికారి కిషోర్ రైతులకు అరటి పంటలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అరటి పంటల సాగుకు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని అంతేకాకుండా ఎరువులను డిప్ ద్వారా అరటి మొక్కలకు వంపాలని, అరటి సాగుకు ప్రత్యేకమైన ఎరువులు జింకు, బోరాన్, మాగ్నీషియం, ఐరన్ వీటిని వాడాలని ఆయన రైతులకు సూచనలు ఇచ్చారు. సకాలంలో రైతులు ఆరటి మొక్కలకు సరియగు ఎరువుల మందులను వాడితే రైతులకు మంచి లాభాలు వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి కళ్యాణి, వారి సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో శాంతి భద్రతల విషయంలో రాజీ ప్రసక్తే లేదు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: జిల్లాలో శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ అన్నారు. శుక్రవారం ఆయన ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన డిఎస్పి ప్రమోద్ కుమార్, రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి, ఎస్సై లతో సమావేశమయ్యారు. గత నెలలో జరిగిన కేసుల వివరాల గురించి ఆరా తీశారు. పలు రికార్డులను ఆయన పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టాక మొదటి సందర్శన ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్‌లోనే చేయడం జరిగిందన్నారు. తాను మొట్టమొదట శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. జాతీయ రహదారి ఉన్న ప్రాంతం కావున ట్రాఫిక్ రూల్స్ పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ ఆంక్షలు ఉల్లంఘించిన వారిపై తనిఖీలు ఉంటాయని వారిపై చలనాలు వసూలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు అందుకు సహకరించాలని ఆయన కోరారు. జిల్లాలో సైబర్ క్రైమ్ కేసులు ఎక్కువ అవుతున్నాయని, ఈ సైబర్ క్రైమ్ నేరాలపై కళాశాలలో, పాఠశాలల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని మీడియా సహకరించాలన్నారు. మహిళా భద్రతకు పెద్ద పీట వేస్తామన్నారు.

టీడీపీ కార్యకర్త మృతి

విశాలాంధ్ర - పాములపాడు : మండలంలోని వేంపెంట గ్రామంలో టీడీపీ యువ కార్యకర్త పెరుమాళ్ల శ్రీకాంత్ (29) మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ టేకూరి రామ సుబ్బమ్మ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి నాగేశ్వరరావు తరపున ఆమె రూ.5 వేలు బాధితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, సుబ్బరావు, బోనపల్లె వినయ్, నెత్తికొప్పుల రత్నాకర్, దార జీవన్న, దార ప్రసన్న, బోనపల్లె సురేష్, మొగిలి శ్రీను, దార కిరణ్, స్వాములు, దాసరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

చింతల చెరువులో స్వచ్ఛతాహి సేవా

విశాలాంధ్ర - చాగలమర్రి : మన చుట్టూ ఉండే పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు తెలియజేశారు. మండలంలోని చింతలచెరువు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో చాగలమర్రి టోల్ ప్లాజా ప్రాజెక్టు హెడ్ మదన్మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. స్థానిక పాఠశాల ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీడీ దాదాపీర్ టోల్‌ప్లాజా ఏజీఎం శ్రీనివాసులు, సీనియర్ సేఫ్టీమేనేజర్ ఖాదర్ వలి ప్లాజామేనేజర్ నింగరాజు, ఆర్వోఎం నరేశ్వరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

హజరత్ జమాల్ భాష వలి దర్గా గంధ మహోత్సవంలో పాల్గొన్న ఫిరోజ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: పట్టణంలోని బంగారు అంగళ్ళ వీధిలోగల హజరత్ జమాల్ బాషవలి రహ వారి గంధం మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ పాల్గొన్నారు. దర్గా పీఠాధిపతులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సమాజంలో శాంతి, సంతోషం,ఐక్యత, సమాజ సౌభ్రాతృత్వం వెల్లివిరియడం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నంద్యాల భక్తులు స్థానిక ప్రజలతో కలిసి ఫిరోజ్ గంధం మహోత్సవ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్ అహ్మద్, దర్గా కమిటీ సభ్యులు, చౌక్ మస్జీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి



విశాలాంధ్ర - బనగానపల్లె: యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి వైపు పయనించాలని రోడ్లు భవనాలు శాఖ మంత్రి బీసీ ఇందిరా రెడ్డి తెలిపారు. పట్టణంలో మీర్ అమీర్జాన్, మీర్ జియా అబ్బాస్ ఆహ్వానం మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన మదీనా టీ స్టాల్ మరియు జ్యూస్ పాయింట్ ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరా రెడ్డి మాట్లాడుతూ మదీనా టీ స్టాల్ మరియు జ్యూస్ పాయింట్ యాజమాన్యాన్ని అభినందనలు తెలిపారు. నియోజవర్గంలో ఏర్పడే చిన్న తరహా వ్యాపారాలకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆశీస్సులు ఉంటాయన్నారు. ప్లాస్టిక్ రహిత బనగానపల్లె పట్టణం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో భానుముక్కల సొసైటీ చైర్మన్ కలం, ముస్లిం మైనార్టీ నియోజవర్గ అధ్యక్షుడు రాయలసీమ సలాం, మున్నా ప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో శంఖారావం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై గత మూడు రోజుల నుంచి విద్యుత్ కార్మికులు జిల్లా విద్యుత్ జెఎసి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీల ప్రదర్శన, భోజన విరామ సమయంలో ధర్నా, రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న విద్యుత్ సమస్యలు తీర్చాలని విద్యుత్ యాజమాన్యం దిగివచ్చి తమ సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించడం జరిగిందని విద్యుత్ జేఏసీ నాయకులు మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ ధర్నాలో ఉమ్మడి కర్నూలు జిల్లా జేఏసీ కన్వీనర్ ఎస్.లక్ష్మి కాంత్ రెడ్డి, డివిజనల్ చైర్మన్ వి.కృపాకరం, నంద్యాల డివిజన్ కన్వీనర్ నారాయణరెడ్డి, నంద్యాల డివిజన్ ఏఈ రామయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న ఉల్లి, బెండ పొలాల పరిశీలన



విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చిన్నవంగలి, పెద్దవంగలి, నేలంపాడు, శెట్టివీడు గ్రామాల్లో రైతులు సాగు చేసిన బెండ, ఉల్లి పంటలను ఉద్యాన అధికారి దస్తగిరి శుక్రవారం పరిశీలించారు. మండలంలోని నేలంపాడు గ్రామంలో వరద నీటికి దెబ్బతిన్న బెండ పంటను పరిశీలించారు. మండలంలోని పెద్దవంగలి, చిన్నవంగలి గ్రామాల్లో రైతులు సాగు చేసిన ఉల్లిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి దస్తగిరి మాట్లాడుతూ ఆళ్లగడ్డ డివిజన్ పరిధిలో 450 హెక్టార్లలో ఉల్లి సాగులో ఉందన్నారు. 40 నుంచి 50 హెక్టార్లలో అక్టోబర్ మొదటి వారంలో కోతకు సిద్ధంగా ఉందన్నారు. కొంత మంది రైతులు తొందరపాటుతో త్వరితగతిన కోతకోయడం వల్ల ఉల్లిగడ్డ ఊరే దశలో కోయడం వల్ల నష్టం వస్తుందన్నారు. తుఫాన్ ప్రభావంతో ఆకుమచ్చ తెగులు నివారణకు చర్యలను రైతులకు వివరించారు.

ఉపాధి పథకం లక్ష్యాలను అధిగమించండి

విశాలాంధ్ర-పాణ్యం: మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనం నందు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ శుక్రవారం ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకంలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన లేబర్ బడ్జెట్ 2.84లక్షలకు 65% మాత్రమే లక్ష్యం సాధించడమైనది.పండ్ల తోటలకు సంబంధించి 110 ఎకరాలకు 82 ఎకరాలు మాత్రమే పూర్తి చేయడమైనది. హౌసింగ్ 90 రోజుల మండేసుకు సంబంధించి లబ్ధిదారులకు స్టేజి వారిగా పేమెంట్లు ఇవ్వాలన్నారు. కంపోస్ట్ పిట్స్ సంబంధించి మండలానికి 2140 లక్ష్యం కలిగి ఉన్నారని వాటిలో 296 మాత్రమే అనుమతులు తీసుకున్నారన్నారు.

పోలీసుల వైఖరిపై నిరసన వ్యక్తం చేసిన నాయకులు



విశాలాంధ్ర - నందికొట్కూరు : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై జిల్లా కేంద్రంలో వైసిపి ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన ర్యాలీ కార్యక్రమానికి పోలీసులు అడ్డుకట్ట వేయడంతో నందికొట్కూరు వైసిపి సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్ ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు శుక్రవారం పట్టణంలోని మిడుతూరు రోడ్డు హైవే వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ముందుగా వైసిపి శ్రేణులు నందికొట్కూరు నియోజక వర్గం నుంచి సుమారు 500 వాహనాలలో నంద్యాల జిల్లా కేంద్రానికి బయలుదేరుతుండగా పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తన సిబ్బందితో మీటింగ్ కు పర్మిషన్ లేదని వాహనాలను మిడుతూరు రోడ్డు హైవే వద్ద అడ్డుకోవడం జరిగింది. దీంతో వైసిపి శ్రేణులు దారా సుధీర్ ఆధ్వర్యంలో అక్కడి నుంచి పాదయాత్రగా పటేల్ సెంటర్ కు చేరుకొని కొంతసేపు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసి విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలోని సీఎం చంద్ర బాబు నాయుడు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ఆపకపోతే భవిష్యత్తులో వైసిపి ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఉద్యమం చేపడతామన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే ప్రతి పేద విద్యార్థి కట్టే డబ్బులు చంద్రబాబు నాయుడు బినామీలైన బడా బాబుల జోబులలోకి వెళ్తాయన్నారు. అదేవిధంగా విద్యార్థుల కోసం పాటుపడుతున్న వైసిపి రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని కర్నూల్ లో హౌస్ అరెస్ట్ చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఇది ప్రభుత్వ పాలనకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నియోజవర్గ నాయకులు వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఏపీ మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన డీఈవో

విశాలాంధ్ర-గోనెగండ్ల: ఏపీ మోడల్ స్కూల్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ తనిఖీ చేశారు. విద్యార్థులను భోధనలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణాన్ని ఆయన పరిశీలించారు. ఆవరణలో పిచ్చు మొక్కలు, పెరగడంతో, మొక్కలు నుంచి, పాములు, తేలు, ఎలుకలు, కోతులు వస్తున్నాయని విద్యార్థులు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్‌కు తెలిపారు. వెంటనే శుభ్రపరచాలని స్కూల్ కమిటీ చైర్మన్‌ను డీఈవో ఆదేశించారు. అనంతరం గాజులదిన్నె ప్రాజెక్టును సందర్శించారు. జిల్లా డీసీఓ హేమలత, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షాహీన్ పర్వీన్, ఎంఈఓ రామాంజినేయులు, ఎంఈఓ నీలకంఠ, ఏపీ మోడల్ స్కూల్ విద్యాకమిటి చైర్మన్ గౌస్, నల్లమల్ల పద్మావతి, పలు ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీఈవోకు ఫిర్యాదు : జీనీయస్ గ్లోబల్ స్కూల్, ఏపీ మోడల్ పాఠశాలలపై ఏఐఎస్ఎఫ్ తాలుకా అధ్యక్షుడు పూజారి మునిస్వామి జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్‌కు ఫిర్యాదు చేశారు. జీనియస్ గ్లోబల్ స్కూల్ లో విచ్చలవిడిగా ఫీజులు వసూలు, పాఠశాలలో, రేకుల షెడ్డుతో, విద్యార్థులకు విద్యా భోధనాలు చేస్తున్నారు. ఏపీ మోడల్ స్కూల్ ఆవరణలో పిచ్చు మొక్కలు పెరగడంతో, తేలు, పాములు, ఎలుకలు, కోతులు, తిరుగుతున్నాయని, దీంతో విద్యార్థులు భయపడుతున్నారని ఫిర్యాదు చేశారు.

ఒకేషనల్ తరగతులను పరిశీలించిన డీసీఓ : ఏపీ మోడల్ స్కూల్‌లో బాలికల హాస్టల్, ఒకేషనల్ కోర్సులు, తరగతులను పరిశీలించారు. డీసీఓ విద్యార్థినీలతో మాట్లాడుతూ మీకు ఒకేషనల్ కోర్సు ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. మీకు క్లాస్‌లు ఎలా జరుగుతున్నాయి అడిగి తెలుసుకున్నారు. ఓకేషనల్ కోర్సు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. ఈవెంట ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షాహీన్ పర్వీన్, నల్లమల్ల పద్మావతి,విద్యా కమిటీ చైర్మన్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 22న జరిగే ధర్మాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు : లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ఈ నెల 22న చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం కేంద్ర కార్మిక సంఘాల జాతీయ సమితి పిలుపు మేరకు నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ అధ్యక్షతన కార్మిక సంఘాల సమావేశం నిర్వహించడం. ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం.విజయ్, న్యూ సిటీ కార్యదర్శి నర్సింహులు, ఏఐటీయూసీ నగర్ ఉప ప్రధాన కార్యదర్శి టి.రామాంజనేయులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కుల కాలరాసేందుకు తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లు దేశంలో ఉన్నటువంటి కార్మిక వర్గానికి గొడ్డలి పెట్టు అన్నారు. కార్మికుల లేబర్ కోడ్‌లు రద్దయేంతవరకు పోరాటాన్ని కొనసాగించాలని వారి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దొడ్డిదారిలో లేబర్ కోడలు అమలు చేస్తూ 8 గంటల పని విధానాన్ని 10 గంటలు మారుస్తూ రాత్రి వేళల్లో మహిళలు పని చేయించాలని నిర్ణయం చేయడం దుర్మార్గం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సందర్భంగా గత ప్రభుత్వం రద్దు చేసినటువంటి భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తానని ,పెండింగ్లో ఉన్నటువంటి లబ్ధిదారులకు డబ్బులు విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఊసే ఎత్తడం లేదన్నారు. శ్రీ శక్తి పతం కింద ఉచిత బస్సులు తీసుకుని వచ్చి ఆటో కార్మికుల కడుపు కొడుతున్నాడని ప్రత్యామ్నాయంగా ఆటో కార్మికులకు ఉపాధి చూపించాలన్నారు.సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు..ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు నల్లన్న, కృష్ణ బాబులాల్ పులగం మద్దిలేటి ,పురుషోత్తం ,మాణిక్యం, నాగేంద్ర తదితరులు హాజరు కావడం జరిగింది.

రేపు కర్నూలు మార్కెట్ యార్డ్‌లో విక్రయాలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: ఈ నెల 21న ఆదివారం ఉదయం 10 గంటల నుండి కర్నూలు మార్కెట్ యార్డ్‌లో కూరగాయల మార్కెట్‌లోని గోడౌన్ నెం.7లో ఉల్లి బస్తా రూ.100 విక్రయించబడుతున్నట్లు జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఒక బస్తా రూ.100లకే చాల చౌకగా లభిస్తున్నందున వ్యాపారస్తులు, స్ట్రీట్ వెండర్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, బజ్జీల కొట్టు వారు తదితరులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉల్లిపాయలను కొనుగోలు చేసుకోవలసిందిగా జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 24, 25న చేనేత అధ్యయన యాత్ర

విశాలాంధ్ర - కర్నూలు : ఈనెల 24, 25వ తేదీల్లో కర్నూలు జిల్లాలో చేనేత అధ్యయన యాత్ర నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికసంఘం రాష్ట్ర అద్యక్షులు మాధవస్వామి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, మహబూబ్ బాషలు తెలిపారు. ఈనెల 11వ తేదిన క్రిష్ణా జిల్లా పెడనలో ఈ యాత్ర ప్రారంభం అయిందన్నారు. పోరుబాట సాగించి అయినా చేనేత పరిశ్రమలను రక్షించుకుందామనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలను 2014- 2024 వరకు ప్రభుత్వం నుండి రావలసిన యార్న్ సబ్సిడీ, రిబెట్, పావలా వడ్డీ, త్రిఫ్టఫండ్, మార్కెట్ ఇన్సెంటీవ్ రూ.127.87 కోట్లు ఇచ్చి ఆదుకోవాలన్నారు. చేనేత సహకా సంఘాల పాలక వర్గాల ఎన్నికలు నిర్వంచాలన్నారు. ఆర్టికల్ 43 ప్రకారం చేనేతలను కూటీర పరిశ్రమల జాబితాలో చేర్చాలన్నారు. జౌళి శాఖ నుండి చేనేతలను వేరుచేసి చేనేతపరిశ్రమను కాపాడాలన్నారు. 24న ఉదయం కర్నూలు నుండి యాత్ర ప్రారంభమై కోడుమూరు, గోనెగండ్ల, ఎమ్మిగనూరులో చేనేత మగ్గం వారి వద్దకు వెళ్ళి వారి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. 25వ తేదిన ఆదోని, నందవరం, నాగులదిన్నెలలో యాత్ర జరుగుతుందని తెలిపారు.

ఈ నెల చివరిలోగా ఈ-క్రాప్ పూర్తి చేయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వ్యవసాయ సిబ్బంది ఈనెల ఆఖరిలోగా ఈ - క్రాప్ నమోదు పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి సుచరిత సూచించారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆయా గ్రామాలకు చెందిన వ్యవసాయ సిబ్బంది ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేసిన పంటలను పంట నమోదు చేయాలని సూచించారు. రైతుకు ప్రభుత్వం ద్వారా ఏదైనా సహాయం అందాలంటే పంట నమోదు ప్రమాణికమని తెలిపారు. పంట నమోదును పగడ్బంధీగా చేయాలన్నారు.

దుర్గామాత నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో అక్టోబర్ 3న జరగనున్న దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని శ్రద్ధగా, సక్రమంగా నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన సంకల్‌బాగ్ వద్ద ఉన్న దుర్గా ఘాట్‌ను పరిశీలించారు. వెంటనే పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని, ఘాట్ పరిసరాల్లో పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ఘాట్ వైపు వచ్చే రహదారులపై ఉన్న విద్యుత్ దీపాలను మరమ్మత్తు చేసి వెలుగులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డా.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డీఈఈ గంగాధర్, ఏఈ వైష్ణవి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

స్త్రీల ఆరోగ్యమే జాతికి మహాభాగ్యం

విశాలాంధ్ర - కోడుమూరు : స్త్రీల ఆరోగ్యమే జాతికి మహాభాగ్యం అని స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ నాగప్రసాద్ బాబు అన్నారు. మండలంలోని వర్కూరు గ్రామంలో శ్రీ మాధవస్వామి ఆలయ ఆవరణలో శుక్రవారం స్వస్థ నారీ - స్వశక్తి పరివార్ అభియాన్, అంతర్జాతీయ పాముకాటు అవగాహన దినంపై కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగప్రసాద్ బాబు, కో-లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్రీమంత్ మాదన్నలు హాజరయ్యారు.డాక్టర్ నాగప్రసాద్ బాబు మాట్లాడుతూ మహిళ ఆరోగ్యవంతంగా ఉంటే, కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు పీహెచ్‌సీ, ఎంపిహెచ్‌ఓ ఏం రామక్రిష్ణయ్య,హెల్త్ సూపర్వైజర్లు రాఘవయ్య, కె.కమాల్ సాహెబ్, ఆరోగ్యకార్యకర్తలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు,అంగన్వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, కిషోర్ బాలికలు మహిళలు పాల్గొన్నారు.

ప్రైవేట్ వ్యక్తులకు మెడికల్ కాలేజీలు కట్టపెట్టడం దుర్మార్గం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ప్రైవేట్ వ్యక్తులకు మెడికల్ కాలేజీలు కట్టపెట్టాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేయడం దుర్మార్గమని వైసీపీ యూవనేత బైరెడ్డి సిద్ధారెడ్డి విమర్శించారు. శుక్రవారం చలో మెడికల్ కాలేజి కార్యక్రమానికి వెళ్ళకుండా బైరెడ్డి సిద్దారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. నంద్యాల మెడికల్ కాలేజి వద్దకు వెళ్లకుండా తెల్లవారు జాముననే సిద్దారెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి ప్రభు త్వంకు అమరావతి నిర్మాణానికి ఖర్చు చేయడానికి లక్షల కోట్లు ఉన్నాయి కానీ, మెడికల్ కాలేజి నిర్మాణంకు రూ.8వేల కోట్లు ఖర్చు చేయకుండా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం దుర్మార్గమన్నారు. ప్రభు త్వం నిర్మాణం చేపడితే మెడికల్ విద్యార్థుల ద్వారా వచ్చే డోనేషన్ ప్రభుత్వానికి వస్తుందని, ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తే, ఆ ఆదాయం ప్రైవేట్ వ్యక్తుల జోబుల్లోకి పోతుందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తామనడం కూటమి ప్రభుత్వం చేతకాని తనమన్నారు.

గూడూరులో దస్తావేజు లేఖర్ల నిరసన

విశాలాంధ్ర-గూడూరు: ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 2.0 విధానాన్ని రద్దు చేయాలని గూడూరు దస్తావేజులు లేఖరులు పెన్ డౌన్ పాటించి నిరసనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ దస్తావేజు లేఖర్ల సంఘం పిలుపుమేరకు రెండవ రోజు దస్తావేజు లేఖర్లు నిరసన చేపట్టి సమస్యలను పరిష్కరించాలని సబ్ రిజిస్టర్‌కు వినతి పత్రం అందించారు. దస్తావేజు లేఖర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల తీసుకు వచ్చిన 2.0 విధాన వలన దస్తావేకర్లు, కక్షిదారులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు నజీరు, కే శ్రీనివాస్ నాయుడు, కోటేష్, ఈరన్న, మల్లికార్జున, భాస్కరు, సురేంద్ర, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

కామ్రేడ్ పూల సుబ్బయ్య నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ

విశాలాంధ్ర - కర్నూలు : 17వ వార్డులోని కామ్రేడ్ పూలసుబ్బయ్య నగంలో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించి, ఇంటి పట్టాలు మంజూరు చేయించాలని సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్ కోరారు. 17వ వార్డు కార్పొరేటర్ క్రైపా పద్మలతకు శుక్రవారం సీపీఐ ఆద్వర్యంలో వినతి పత్రం అందచేశారు. ఆయన మాట్లాడుతూ కాలనీ ఏర్పడి ఇప్పటికి 18 ఏళ్లవుతున్నా ఇంతవరకు కాలనీలో నివసిస్తున్న దళితులు., గిరిజనులు, మైనార్టీలు కనీస సౌకర్యాలు అందుబాటులో లేవన్నారు. మంచినీటి సమస్యలపై ఎన్నిమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా కాలనీ సమస్యలు పరిష్కరించడంలో అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. పులసుబ్బయ్య నగర్ శాఖ కార్యదర్శి సి.కుమార్, సహయ కారదర్శి కృష్ణ, పెద్దయ్య, భాస్కర్, సురేంద్ర పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ నేతలు

విశాలాంధ్ర బ్యూరో -కర్నూలు : నూతనం కర్నూలు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎ.సిరిని శుక్రవారం సీపీఐ నగర సమితి ఆద్వర్యంలో కలెక్టర్ చాంబర్‌లో కలిసి, పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు కె.జగన్నాథం, నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శులు డి.శ్రీనివాసరావు, సి.మహేష్, నగర కార్యవర్గ సభ్యులు ఎం.బీసన్న, భద్రకుమార్, నాయకులు శివప్రసాద్, రాజు, మద్దిలేటి తదితరులున్నారు.

హ్యూమన్ రైట్స్ ఏపీ స్టేట్ ప్రధాన కార్యదర్శిగా మగ్బుల్‌బాష

విశాలాంధ్ర - కర్నూలు : ఇంటర్నేషనల్ హ్యూమన్‌రైట్స్ ఆఫ్ ఇండియా ఏపీ స్టేట్ ప్రదానకార్యదర్శిగా మగ్బుల్ భాషను నియమించిట్లు మగ్బుల్‌బాష శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా మక్బూల్ బాషా మాట్లాడుతూ గత 18 ఏళ్లుగా జర్నలిస్టుగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా ప్రయత్నాలు చేసి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం జరిగిందని, ఇంటర్నేషనల్ హ్యూమన్‌రైట్స్ ఏపీ వారు తనను ప్రదాన కారన్యదర్శిగా ఎంపిక చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆఫ్ ఇండియా నేషనల్ జాయింట్ సెక్రెటరీ పురుషోత్తం రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, తనకు అప్పజెప్పిన బాధ్యతను మరింత సేవా కార్యక్రమాల్లో చూపిస్తానన్నారు.

పైప్‌లైన్‌కు మరమ్మత్తు

విశాలాంధ్ర - నందవరం: పైప్ లైన్ రిపేర్ చేయించి పత్తి పంటను కాపాడండి' అనే కథనానికి అధికార యంత్రంగం స్పందించింది. గురువారం విశాలాంధ్ర దినపత్రికలో కథనం ప్రచురితం కావడంతో కాంట్రాక్టర్ సత్యరెడ్డి స్పందించి వాటర్ మెన్‌తో పైపు లైన్‌కు మరమ్మత్తు చేయించారు. తనకున్న 70 సెంట్లలో 30 సెంట్లు భూమిలో తాగునీటి పైప్ లైను లీకుతో పెద్ద కొత్తిలి గ్రామ రైతు లక్షన్న 2 ఏళ్ల నుండి ఇబ్బంది పడుతున్నానని ఆవేదన వ్యక్తి పరిచారు. ఆ కథనాన్ని విశాలాంధ్ర ప్రచురించడంతో స్పందించి, రిపేరు చేయించడం జరిగింది. దీంతో రెండేళ్ల నిరీక్షణకు తెరపడడంతో ఆ రైతు సంతోష వ్యక్తపరిచారు. గ్రామ రైతు, గ్రామస్తులు విశాలాంధ్ర పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర- బళ్లారి చౌరస్తా: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల ఉమ్మడి కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు తమ దీర్ఘకాలిక సమస్యల కోసం ఆందోళనలను తీవ్రతరం చేశారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఎస్.కృష్ణయ్య, కన్వీనర్ ఎంవి.రాఘువరెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు విద్యుత్ భవన్ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ముఖ్యంగా డిఏ బకాయిలు, పర్సనల్ పే నిబంధనలు, జీపిఎఫ్ అమలు, ఖాళీల భర్తీ వంటి ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు హుస్సేన్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి పాదయాత్ర సందర్భంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 27 వేల మంది కాంటాక్ట్ విద్యుత్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 15న ప్రారంభమైన దశల వారి ఆందోళనలు కొనసాగిస్తున్నామన్నారు. ఈనెల 23 తర్వాత కూడా సమస్యలు పరిష్కారం కాకపోతే నిరువదిక సమ్మెకు సమ్మెకు దిగుతామని జేఏసీ నాయకులు హుస్సేన్ హెచ్చరించారు.

వైద్య విద్య ప్రైవేటీకరణ ఆపాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కొరకు ఎన్నికలలో విద్యార్థులకు విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో చర్చించి, వాటి పరిష్కారం కోసం మార్గం చూపాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా కర్నూలు నగరంలో కలెక్టర్ కార్యాలయం ముందు గాంధీ విగ్రహం ఎదుట ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.షాబీర్ బాష మాట్లాడుతూ ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల కష్టాలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ.6400 కోట్ల ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక, గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన రూ.600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమిత మైందన్నారు. వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పడిందని, పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే పద్ధతులలో పీపీపీ విధానం తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందరిని, ద్రాక్షలాగా ప్రైవేట్ పరం చేస్తా ఉందని మండపడ్డాయన్నారు. యువ గళం పాద యాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మన ప్రభు త్వం అధికారంలోకి వస్తేనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని, ఇచ్చిన హామీను అమలు చేయా లని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలన్నారు. ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శి, అభి, అశోక్, నగర నాయకులు, వరుణ్, రామ్ మహీంద్రా, రఘు, మునిస్వామి, అఖిల్, మొహమ్మద్, నూర్, రమేష్, విష్ణు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూ దగ్గర..

కోడుమూరులో..

మంత్రాలయంలో..

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను విడుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యు.కారుమంచి, దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు హెచ్.రంగన్న, ఎన్.రామాంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం డి హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి మళ్లించడం సరైంది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఎన్ఎస్ఎఫ్‌డిసి నిధులను ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువకులకు సక్రమంగా వర్తింపచేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి హెచ్‌పిఎస్ నాయకులు ముద్దు రంగన్న, శ్రీనివాసులు, హనుమేష్, రాజప్ప, పరశురాం, రాజు, చంద్ర, వినీల్ తదితరులు పాల్గొన్నారు.

బలవంతపు భూసేకరణ చేయడం మానుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ: రైతుల నుండి బలవంతపు భూసేకరణ చేయడం మానుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఈశ్వర్ రెడ్డి భవనంలో బలవంతపు భూసేకరణ మానుకోవాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోలార్ విద్యుత్ కొరకు ఆయా కంపెనీలు రైతులకు మాయమాటలు చెప్పి, బలవంతంగా భూ సేకరణకు పూనుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. సోలార్ కంపెనీకి భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు వస్తే పదేళ్ల మాత్రమే ఒప్పందం కుదుర్చుకొని, రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ నెల 24న ఏపీ రైతు సంఘం తలపెట్టిన ఛలో విజయవాడకు రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రంగారెడ్డి, మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్ పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లా వాసి అదృశం.. కేసు నమోదు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సుంకేసుల డ్యామ్ సమీపంలో నెల్లూరు జిల్లాకు చెందిన మాదినేని విజయ్ కుమార్(27) అనే వ్యక్తి అదృశ్యం కావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు వివరాల ప్రకారం నెల్లూరు జిల్లా గండ్ల వీడు గ్రామానికి చెందిన మాదినేని విజయకుమార్ సుంకేసుల డ్యాం సమీపంలో కె ఎస్ ఎల్ ఆర్ ఇన్ఫ్రాటెక్ సంస్థ పలు నిర్మాణాలు చేపడుతుంది. ఆ సంస్థలో విజయ్ కుమార్ సైట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈనెల 17న అర్ధరాత్రి సుంకేసుల డ్యామ్ సమీపంలో అతను అదృశ్యమయ్యారు. విజయ కుమారు మేనమామ ఎం నాగేశ్వరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ సోమ గోపాల్ తెలిపారు. విజయ్ కుమార్ ఆచూకీపై గూడూరు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

ప్రభుత్వమే వైద్య కళాశాల నిర్మించాలి

విశాలాంధ్ర - ఆదోని : కూటమి ప్రభుత్వమే వైద్య కళాశాల నిర్మాణం చేపట్టాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఎదురుగా నిరసన చేపట్టి మాట్లాడారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన ఆదోనిలో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం చేపడితే ఆదోని అభివృద్ధి చెందుతుందని కళల కన్నా ప్రజల ఆశలు నిరాశగా కూటమి ప్రభుత్వం మిగిల్చింది. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి వెంకన్న,అధ్యక్షుడు వైటి భీమేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఓటీ నాగరాజు, జిల్లా సమితి సభ్యులు ఉసేని, షెక్షావలి, హమాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

స్థలం విషయంలో న్యాయం చేయండి

విశాలాంధ్ర- ఎమ్మిగనూరు రూరల్: తన సొంత స్థలంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేశారని, విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని మండలంలోని కడిమెట్ల గ్రామానికి చెందిన తిరుమల్ రెడ్డి వాపోతున్నాడు. ఈ మేరకు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. ఈ సందర్భంగా తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ కడిమెట్ల గ్రామ సర్వే నెంబర్ 392లోని గ్రామకంతం భూమిలో ఐదు సెంట్లు రెవెన్యూ అధికారులు తన పేరున రికార్డు ప్రకారం ఇచ్చారన్నారు. ఇందులో నాలుగు సెంట్లలో ఇళ్లు నిర్మించి, సెంట్ స్థలం ఖాళీగా ఉంచుకున్నట్లు తెలిపాడు. అయితే ఏళ్ల తరబడి తాను ఎర్రకోట కుటుంబం వెంటే ఉండేవాడినని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీలోకి చేరానన్నాడు. దీంతో ఎర్రకోట కుటుంబం తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ, తన సెంట్ స్థలంలో రాత్రికి రాత్రే అనుచరులతో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయించారన్నారు. ఏళ్ల తరబడి లేని సమస్య ఇప్పుడు పార్టీ మారినందుకే తన స్థలంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేసి కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్ర పన్నుతున్నాడని ఆరోపించారు. జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్, స్థానిక అధికారులు స్పందించి తనకు న్యాయం చేసి రక్షణ కల్పించాలని కోరాడు.

ఆటో బోల్తా.. యువకుడు దుర్మరణం

విశాలాంధ్ర - ఆస్పరి: కుటుంబానికి అండగా నిలుస్తాడు, అమ్మానాన్నలకు భరోసా అవుతాడు అని కలలు కంటున్న తల్లిదండ్రుల గుండెల్లో ఒక్కసారిగా చీకట్లు కమ్ముకున్నాయి. బదినేహాళ్ గ్రామానికి చెందిన పులి మున్నా (15) శుక్రవారం జరిగిన ఆటో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కౌతాళం మండలం, బదినేహాళ్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఎరుకల మారుతి ఆస్పరి కూరగాయల మార్కెట్ నుంచి టమోటాలు కొనుగోలు చేసి ఆల్ఫా ప్యాసింజర్ ఆటోలో చేసుకొని గ్రామాలలో విక్రయించేవాడు. ఈ క్రమంలో ఆటో డ్రైవర్ ఎరుకల మారుతి, మున్నా, ఎరుకల తిమ్మప్పతో కలిసి ముగ్గురూ ఆస్పరి కూరగాయల మార్కెట్ కు బయలుదేరారు. మార్గమధ్యంలో చిరుమాన్ దొడ్డి బస్టాండ్ సమీపంలో ఆటో ముందటి టైర్ యాక్సిల్ కట్ కావడంతో వాహనం బోల్తా పడింది. దీంతో డ్రైవర్ పక్కన కూర్చున్న మున్నా తీవ్రంగా గాయపడ్డాడు. తలకు బలమైన గాయమై పడిపోయి ఉన్నాడు. అటుగా వస్తున్న కొందరు యువకులు మోటార్ సైకిల్ పై ఆస్పరి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. అనంతరం పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఆదోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఒక్కగానొక కొడుకు కోల్పోయిన తల్లిదండ్రులు: కుటుంబంలో మున్నా ఒక్కగానొక కుమారుడు. తల్లిదండ్రులు పులి రమేష్, జయ్యమ్మకు ఇద్దరు కుమార్తెలు ఉన్నా, మున్నానే వారికి ఆశాకిరణం. మా కొడుకు పెద్దయ్యాక కష్టాలు తొలగిస్తాడు అని ఎదురు చూసిన ఈ దంపతుల కలలు ఒక్కసారిగా భగ్నమయ్యాయి. బంధువులంతా కన్నీటి పర్యంతమయ్యారు.

పంట దిగుబడులకు గిట్టుబాటుదరలు కల్పించాలి

విశాలాంధ్ర-ఆదోని రూరల్: అరుగాలం కష్టపడి పండించిన ఉల్లి, టమోటా, పత్తి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరుతూ ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి మదిరి ఎల్లప్ప, సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కొత్తూరు గంగన్న, జిల్లా అధ్యక్షులు సత్యనారాయణలు శుక్రవారం సిపిఐ కార్యాలయం ముందు కరపత్రాలను విడుదల చేశారు. ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి మదిరి ఎల్లప్ప మాట్లాడుతూ ఉల్లి పంటకు క్వింటాలకు రూ.3వేలు, టమోటో కిలోకు రూ.20 చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పత్తి పంటను క్వింటాల్కు పదివేల ప్రకారం సిసిఐ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. గులాబీ పురుగు ద్వారా ఇతర తెగుళ్ల ద్వారా నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కందిపప్పు, శనగ తదితర పంటలకు ప్రభుత్వము డ్రోన్ల ద్వారా మందు పిచికారి చేయాలని రౌండ్ లను రైతు భరోసా కేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉండాలని తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. ఈ నెల 20న ఉదయం 8:30నిలకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామచంద్రయ్య పెరవల్లి గ్రామం నందు పంటల పరిశీలన జీపు జాత కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఆయనతోపాటు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రయ్య, వంపాన గౌడు,రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని పంటను పరిశీలించడం జరుగుతుందన్నారు. పెరవెల్లి, తుగ్గిలి, పత్తికొండ, దేవనకొండ, బిళ్లేకల్, ఆస్పరి గ్రామాల మీదుగా ఆదోనికి 3 గంలకు చేరుతుందన్నారు. జీప్ జాత కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనిపంట పొలాలను తిరిగి మార్కెట్ కమిటీ చేరుకొని ధరలను పరిశీలన చేపట్టడం జరుగుతుందన్నారు. రైతు సోదరులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు షేక్షావలి, మండగిరి శేషప్ప, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 20, సెప్టెంబర్ 2025

బార్ వద్దు - శాంతి కావాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: బార్ వద్దు, శాంగంతి కావాలంటూ ముస్లీం సోదరులు ధర్నా చేపట్టారు. స్థానిక సలీంనగర్ లోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ సర్కిల్ వద్ద బార్ - రెస్టారెంట్ ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వడంపై అభ్యంతరం తెలియజేస్తూ అనుమతి రద్దు చేయాలని ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారిని డిమాండ్ చేస్తూ శుక్రవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ సర్కిల్ నందు జుమ్మా నమాజ్ అనంతరం 4 మసీదులకు చెందిన మసీదు పెద్దలు, భక్తులు మాకు బార్ వద్దు, శాంతి కావాలని నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. ఈ సమస్యను పరిష్కరించుకోవడానికి ఒక కమిటీని ఎన్నుకున్నారు. ముహమ్మద్ సమీఉల్లా ఖాన్ అధ్యక్షునిగా, షేక్ నూర్ బాషా ఉపాధ్యక్షునిగా, ఎస్ఎండి అబులైస్ కార్యదర్శిగా, రిజ్వాన్ ఆలం, జాయింట్ సెక్రెటరీగా, హిదాయతుల్లా ఖాన్ కోశాధికారిగా, షేక్ జావీద్ ఉపకోశాధికారి, మౌలానా రహమతుల్లా, మౌలానా అబ్దుల్ రెహమాన్, హఫీజ్ ఇమ్రాన్, మౌలాన మెహబూబ్ బాద్షా, మౌలానా వలీలుల్లా, పైలట్ గౌస్ పీర్‌లు గౌరవ సలహాదారులుగా ఎన్నుకున్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ సర్కిల్ నందు బార్ అండ్ రెస్టారెంట్ కు లైసెన్స్ ఇవ్వడాన్ని వారు గట్టిగా విమర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి అనుమతులు ఇవ్వేటప్పుడు స్థానిక ప్రజల అభిప్రాయాలు, ప్రజా ప్రయోజనాలు తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చింపింగ్ బాసిత్, కార్పెంటర్ మౌలాలి, సర్దార్, ఇక్బాల్ ఇంకా ఇతర మసీదు పెద్దలు పాల్గొన్నారు.

ఈ నెల 22 నుంచి దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

విశాలాంధ్ర - కోడుమూరు: దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 22వ తేదీ నుంచి దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభమవుతాయని శ్రీ వల్లెలాంబదేవి ఆలయ కమిటీ అధ్యక్షులు బి రఘునాథరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన ఆలయ కమిటీ సభ్యులతో కలిసి దేవి శరన్నవరాత్రోత్సవముల ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. పది రోజులపాటు సాగే దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు 22న సోమవారం శ్రీ వెండి కవచ వలెలాంబ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారని చెప్పారు. 23న శ్రీ గాయత్రీ దేవి,24న శ్రీ అన్నపూర్ణాదేవి, 25న శ్రీ కాత్యాయనీ దేవి,26వ తేదీ శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారన్నారు. 27వ తేదీ శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి, 28న శ్రీ మహా చండీ దేవి,29వ తేదీ సోమవారం శ్రీ సరస్వతి దేవి, 30న అమ్మవారు శ్రీ దుర్గాదేవి ప్రత్యేక అలంకరణలో అలాగే అక్టోబర్ ఒకటవ తేదీ బుధవారం శ్రీ వల్లెలాంబదేవి అమ్మవారు శ్రీ మహిషాసురమర్దినీ దేవిగా భక్తులకు దర్శనం ఇస్తారని వివరించారు. 11వ రోజు అక్టోబర్ 2న గురువారం విజయదశమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వల్లెలాంబదేవి అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారని ఆయన తెలిపారు. దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు సాయంత్రం అమ్మవారికి పల్లకి సేవ అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులందరూ నవరాత్రి ఉత్సవాల కార్యక్రమాలలో పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రంగన్న తాత, ఆలయ కమిటీ సభ్యులు పూల వాసు, రమేష్ నాయుడు, సాలప్ప, వీరేష్, హనుమంతు, శేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా 6 వేల మొక్కల పంపిణీ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజల భాగస్వామ్యంతో కీలక ఘట్టానికి సర్వం సిద్ధం చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20న శనివారం ప్రకృతి ప్రేమికులకు ఉచితంగా 6 వేల మొక్కలు అందిస్తున్నామని, వచ్చ సుంకేసుల, పెల్టోఫోరమ్, గుల్మోహర్, ఎర్ర సుంకేసుల, కొండ తంగేడు, గంగరావి, సీతాఫలం, తపస్సి, కానుగ, జామ, వేప వంటి తొమ్మిది రకాల మొక్కలను అన్ని సచివాలయాల్లో అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, హరిత ఆంధ్ర పేరుతో శనివారం కర్నూలులోని అన్ని సచివాలయాల పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక సచివాలయంలో మొక్కలు పొందవచ్చని, ఒకవేళ అక్కడ మొక్కలు అయిపోతే అశోక్ నగర్ పంప్ హౌస్ లేదా మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని కమిషనర్ సూచించారు. ప్రజలు తమ ఇళ్ళు, బాల్కనీలు, హాస్టళ్ల వంటి భవనాలపై మిద్దె తోటలు పెంచితే నగరపాలక సంస్థ తరఫున బహుమతులు అందజేస్తామని, ఆసక్తి కలిగిన వారు స్థానిక సచివాలయంలో శానిటేషన్ కార్యదర్శిని సంప్రదించాలని కోరారు.

మహిళల కోసం తాత్కాలిక వంతెన నిర్మాణం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పట్టణ సరిహద్దులోని రాయ నగర్ కాలనీలో మహిళలు బహిర్ముఖికి వెళ్లేందుకు డ్రైనేజీ కాలు దాట లేక ఇబ్బందులు గురవుతున్నామని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి, నియోజకవర్గ మాజీ ఇంచార్జి గుడిసి ఆదికృష్ణమ్మ దృష్టికి తీసుకువెళ్ళడంతో ఆమెన్ సానుకూలంగా స్పందించి తాత్కాలిక వంతెన లక్ష రూపాయలతో నిర్మాణం చేపట్టడం జరిగింది. తాత్కాలికంగా నిర్మాణం చేపట్టిన వంతెనను కాలనీ మహిళలతో కలసి ఆమె పరిశీలించారు. గుడిసే ఆదికృష్ణమ్మ మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం తన ధ్యేయమన్నారు. రాయనగర్ అభివృద్ధి కోసం చిన్న ప్రయత్నం మాత్రమే అన్నారు. మరెన్నో సేవలు చేసేందుకు తన శక్తి మేరకు తను ఎల్లవేళలా ముందుంటానని తెలిపారు. వంతెన నిర్మాణంతో ఖాళీలలోని ప్రజల చేత మన్ననలు పొందారు.

ఘనంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నంది కొట్కూరు: పట్టణంలో, గ్రామీణ ప్రాంతాలలో నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం టిడిపి నాయకులు కార్యకర్తలు బైరెడ్డి అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, పోతుల రఘురాంరెడ్డి, మురళీధర్ రెడ్డి, కౌన్సిలర్స్ లక్ష్మి దేవి, చాంద్ బాష, లాలు, మోహన్, వరప్రసాద్, బంగారు వెంకటేశ్వర్లు, గుణశేఖర్ రెడ్డి, సప్లయర్ సత్యనారాయణ, సుకూర్మియా, ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి శేషశయనారెడ్డి నగర్, కురవ పేట, ఏబిఎం పాలెం, మారుతీ నగర్, 5 వేల మంది మహిళలకు చీరల పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ హాస్పిటల్ నందు బ్రెడ్, పండ్లు, కేక్ కట్ చేసి ఘనంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం శ్రీ కాళీ ప్రసాద అన్నత్రాశ్రయం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దామ గట్ల స్వాములు, శివశంకర్, శ్రీనివాసులు, మద్దిలేటి, రాజు, ఏబీఎం పాలెం నాయకులు మాజీ డీలర్ రాజేష్, అమ్రోజ్, నాగరాజు, విజయుడు, జయన్న, దిలీప్, పాల్గొన్నారు.

సేవా పక్షోత్సవంలో భాగంగా శుభ్రతా కార్యక్రమం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు అధ్యక్షన, ఒకటో పట్టణ అధ్యక్షుడు రమేష్ బాబు ఆధ్వర్యంలో బీజేపీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా మూడో రోజు నంద్యాల పట్టణంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహానందీశ్వర స్వామి గుడి, గుడి పరిసర ప్రాంతాల్లో శుభ్రతా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, శుభ్రత చైతన్యం పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఆలయం లోపలి ప్రాంగణం, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న వ్యర్థాలను తొలగించి, దేవస్థాన పరిసరాలను శుభ్రంగా మార్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కశెట్టి చంద్రశేఖర్, పసువుల సాయి, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికేట్‌ల సమస్యపై లోకాయుక్త జోక్యం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో జాప్యం, పెండింగ్ బకాయిల కారణంగా విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుండి పొందడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను హైలైట్ చేస్తూ దినపత్రికలో ప్రచురితమైన వార్తా నివేదికను గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ఉప-లోకాయుక్త సి. రజని సుమోటోగా స్వీకరించారు. పేద విద్యార్థుల ఫీజులు చెల్లింపులపై ప్రభుత్వం బాధ్యత వహించినప్పటికీ, పరిపాలనా లేదా ఆర్థిక కారణాలను చూపుతూ అనేక విశ్వవిద్యాలయాలు, కళాశాలలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని లోకాయుక్త సంస్థ గమనించింది. ఇటువంటి పద్ధతులు అన్యాయమైని, విద్యార్థుల రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనగా పరిగణించబడతాయి, విద్యా, ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తాయి. ఈ పరిస్థితులలో ఉపలోకాయుక్త పి.రజని అన్ని విశ్వవిద్యాలయాల రిజిస్ట్రార్లు, ఉన్నత విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి, సాంకేతిక విద్యా డైరెక్టర్లు తక్షణ చర్యలు తీసుకోవాలని, విశ్వవిద్యాలయాలు తను కోర్సు పూర్తియ్యాక బకాయిలు ఉంటే సదరు బకాయిలకు సంబంధించి అండర్ టేకింగ్ లేదా బాండ్ తీసుకొని, విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు వెంటనే విడుదల చేయాలని సూచించారు. ఇంకా, ప్రభుత్వ కార్యదర్శి, ఉన్నత విద్యాశాఖ, సాంకేతిక విద్యా డైరెక్టర్లు, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు ఈ విషయంలో స్పష్టమైన సూచనలు జారీ చేయాలని సిఫార్సు చేశారు. పెండింగ్లో ఉన్న రీయింబర్స్మెంట్ బకాయిలను క్లియర్ చేయాలని పట్టుబట్టకుండా ఒరిజినల్ సర్టిఫికెట్లను విడుదల చేయాలన్నారు.

గ్రామ సేవకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

విశాలాంధ్ర- చిప్పగిరి: ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం గ్రామ సేవకులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని గ్రామ సేవకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆదేశాల మేరకు గ్రామ సేవకుల సమస్యలతో కూడిన వినత పత్రమును తహసీల్దార్ కు అందజేయడం జరిగిందని మండలంలోని ఆయా గ్రామాల గ్రామ సేవకులు తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం గ్రామ సేవకులకు పే స్కేల్ అమలు చేయాలని, నామిని గ్రామ సేవకులను రెగ్యులర్ చేయాలని, రూ.21 వేలకు జీతాలు పెంచాలని, గ్రామ సేవకులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సేవకులు రఘు, రవి, సూరి, అశోక్, తిప్పన్న, హనుమయ్య, సిద్ధ, రాజు పాల్గొన్నారు.

చలో విజయవాడ కర పత్రాలు విడుదల

విశాలాంధ్ర - ఆస్పరి: రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 24న విజయవాడలో నిర్వహించనున్న రైతు, కూలీల మహా ధర్నాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలకృష్ణలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో చలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించిన కర పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడిన నాయకులు, ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టాన్ని పట్టించుకోకుండా సుమారు 1.95 లక్షల ఎకరాల భూములను బలవంతంగా ఆక్రమించినట్లు ఆరోపించారు. ఈ భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు ఇప్పటి వరకు పునరావాసం, పరిహారం కల్పించలేదని, ఒక్క ఉద్యోగ అవకాశం కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల్లో ఇతర రాష్ట్రాల వారికి మాత్రమే అవకాశాలు కల్పిస్తూ, స్థానికులను విస్మరించారని విమర్శించారు. అభివృద్ధి పేరుతో పేదలను దారిద్ర్యానికి తోసివుచ్చి, కార్పొరేట్లు, రాజకీయ నాయకులకు మాత్రమే లాభాలు చేకూర్చుతున్నారని మండిపడ్డారు. మా భూములు జోలికొస్తే ఖబర్దార్" అంటూ హెచ్చరిస్తూ, రైతులు, కూలీలు విజయవాడ మహా ధర్నాకు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల కార్యదర్శి రామాంజనేయులు, రైతు సంఘం నాయకులు చిన్న సుంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విధానాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, రైతు-కార్మికుల హక్కుల కోసం పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తుందని నాయకులు తెలిపారు.

ఉల్లి, టమోటా పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర - ఆస్పరి : ఉల్లి, టమోటా, పత్తి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని అఖిల భారత కిసాన్ మహాసభ జిల్లా నాయకులు బోయ మునుస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు, ఎర్రపురుగు కారణంగా పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నదని, ఉల్లి, టమోటా పంటలు బాగా పండిన ప్పటికి మార్కెట్లో సరైన ధరలు లేక రైతులు నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఎకరా ఉల్లి పంటకు లక్ష రూపాయలకు పైగా పెట్టుబడి వస్తుం దని, కానీ ప్రస్తుతం మార్కెట్లో క్వింటాల్ ధర రూ.200-500కే పరిమితమైందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.1200 ధర సరిపోదని, కనీసం రూ.3 వేల చొప్పున మార్కెట్ ద్వారా నేరుగా కొను గోలు చేయాలని డిమాండ్ చేశారు. టమోటా పంటకు ధరలు లేక రైతులు పంటలను రోడ్లపై పారబోసే పరిస్థితి ఏర్పడిందని, కనీసం కిలో రూ.20 మేరకు ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు సర ఫరా చేయాలని కోరారు. రైతుల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. తహసీల్దార్ రామేశ్వర రెడ్డికి వినతి పత్రా న్ని అందజేశారు. రైతు సంఘం నాయకులు అంజన్నయ్య, ఈరన్న, జ్ఞానయ్య, నరసప్ప పాల్గొన్నారు.

బడికి పోవాలంటే... బురద దాటాల్సిందే

విశాలాంధ్ర - చిప్పగిరి: హాళహర్వి మండల పరిధిలోని చింతకుంట గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే బురదలోనే నడవాల్సి వస్తుందని పాఠశాల విద్యార్థి విద్యార్థినీలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థి విద్యార్థినీలతో బురదమయంగా మారిన రహదారిపై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మైన మాట్లాడుతూ చింతకుంట గ్రామంలో చిన్నపాటి వర్షానికి ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు వెళ్లే రహదారి వర్షపు నీటితో కుంటలుగా మారడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థి విద్యార్థినీలు అష్ట కష్టాలు పడి పాఠశాలకు చేరుకోవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి విద్యార్థినీలను దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నత అధికారులు కలుగుజేసుకొని పాఠశాలకు వెళ్లేందుకు సౌకర్యార్థముగా సిమెంట్ రోడ్డు వేయాలన్నారు. జిల్లా ఉన్నత అధికారులు స్పందించకపోతే పాఠశాల విద్యార్థి విద్యార్థినీలు, వారి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షాహీన్ పర్వీన్‌పై విచారణ

విశాలాంధ్ర -గోనెగండ్ల: ఏపీ మోడల్ స్కూల్ ఆవరణలో పిచ్చి మొక్కలు పెరగడంతో, నీటీ ట్యాంక్‌లో కోతులు ఆట, పిచ్చి మొక్కలతో పాము, ఎలుకలు, తేలు, గబ్బిలాలు వస్తున్నాయి. ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షాహీన్ పర్వీన్‌కు ఏపీ మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గౌస్, ఫిర్యాదు చేశారు. ప్రిన్సిపాల్ పాఠశాల సమస్యలు గురించి పట్టించుకోవడం లేదని, కమిటీ చైర్మన్ గౌస్ జిల్లా విద్యాశాఖ కు ఫిర్యాదు చేశారు. స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రిన్సిపాల్‌ను విచారించారు. ఈ సందర్భంగా ఏపీ మోడల్ స్కూల్ జిల్లా కన్వీనర్ ఎస్.ఈరన్న రావు మాట్లాడుతూ పాఠశాలలో పిచ్చి మొక్కలు పెరగడంతో దోమలు, పాములు, ఎలుకలు, కోతులు వస్తున్నాయా అని విద్యార్థులన అడిగి తెలుసుకున్నాము. విద్యాకమిటి చైర్మన్ గౌస్‌ను విచారించారు. నివేదిక తయారు చేసి ఉన్నాతా ఆధికారుల దృష్టికి పంపిస్తామని తెలిపారు.

ఆటో బోల్తా.. యువకుడు దుర్మరణం

విశాలాంధ్ర-ఆస్పరి: కుటుంబానికి అండగా నిలుస్తాడు, అమ్మానాన్నలకు భరోసా అవుతాడు అని కలలు కంటున్న తల్లిదండ్రుల గుండెల్లో ఒక్కసారిగా చీకట్లు కమ్ముకున్నాయి. బదినేహాళ్ గ్రామానికి చెందిన పులి మున్నా (15) శుక్రవారం జరిగిన ఆటో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కౌతాళం మండలం, బదినేహాళ్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఎరుకల మారుతి ఆస్పరి కూరగాయల మార్కెట్ నుంచి టమోటాలు కొనుగోలు చేసి ఆల్ఫా ప్యాసింజర్ ఆటోలో చేసుకొని గ్రామాలలో విక్రయించేవాడు. ఈ క్రమంలో ఆటో డ్రైవర్ ఎరుకల మారుతి, మున్నా, ఎరుకల తిమ్మప్పతో కలిసి ముగ్గురూ ఆస్పరి కూరగాయల మార్కెట్ కు బయలుదేరారు. మార్గమధ్యంలో చిరుమాన్ దొడ్డి బస్టాండ్ సమీపంలో ఆటో ముందటి టైర్ యాక్సిల్ కట్ కావడంతో వాహనం బోల్తా పడింది. డ్రైవర్ పక్కన కూర్చున్న మున్నా తీవ్రంగా గాయపడ్డాడు. తలకు బలమైన గాయమై పడిపోయి ఉన్నాడు. అటుగా వస్తున్న కొందరు యువకులు మోటార్ సైకిల్ పై ఆస్పరి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. అనంతరం పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఆదోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఒక్కగానొక కొడుకు కోల్పోయిన తల్లిదండ్రులు: కుటుంబంలో మున్నా ఒక్కగా నొక కుమారుడు. తల్లిదండ్రులు పులి రమేష్, జయ్యమ్మకు ఇద్దరు కుమార్తెలు ఉన్నా, మున్నానే వారికి ఆశాకిరణం. మా కొడుకు పెద్దయ్యాక కష్టాలు తొలగిస్తాడు అని ఎదురు చూసిన ఈ దంపతుల కలలు ఒక్కసారిగా భగ్నమ య్యాయి.

పౌష్టికాహారం తీసుకోవడం ప్రతి ఒక్కరికి ఉపయోగం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: పౌష్టికాహారం తీసుకోవడం ప్రతి ఒక్కరికి ఉపయోగకరమని అంగన్వాడి సూపర్వైజర్ పార్వతి అన్నారు. 8వ రాష్ట్రీయ పోషణ మాసం సందర్భంగా శుక్రవారం బత్తులూరు అంగన్వాడి సెంటర్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ పిల్లలకు, గర్భవతులకు పోషణ గురించి అవగాహన కల్పిస్తూ చిన్న వయసులోనే పిల్లలకు స్థూలకాయం నివారించాలని దీనికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూనే చక్కెర ఇవి చాలా వరకు పిల్లలకు తగ్గించి వాడాలని అప్పుడే ఊబకాయం ఇతర వ్యాధులు నివారించవచ్చన్నారు. తల్లి పాత్రే కాకుండా తండ్రి, మామ అంటే పురుషుల ప్రమేయం కూడా ఉండాలని కుటుంబం కలిసి పిల్లల ఆరోగ్యం విషయంలో పోషణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. పోషణ మాసం కార్యక్రమం ఈ నెల 17 నుండి ప్రారంభమైందని అక్టోబర్ 16 వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఎత్తులు, బరువులు, ఆరోగ్య పరీక్షలు గర్భవతులకు రక్తహీనత గురించి వివరించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు నరసమ్మ, భానుమతి, సుధామణి, అంజనా దేవి, మహిళా పోలీస్, ఏఎన్ఎం, ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఫైరింగ్ విభాగంలో మొదటి స్థానం పొందిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : న్యూఢిల్లీలో నిర్వహించిన థల్ సైనిక్ క్యాంపులో పాల్గొని, ఫైరింగ్ విభాగంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ డా.ఎం.ఇందిరా శాంతి, నాగరాజుకు అభినందనలు తెలిపారు. ఈ విద్యార్థి విజయం కళాశాలకు గర్వకారణయన్నారు. వైస్ ప్రిన్సిపాల్, జె.హేమంత్, ఎ.సత్యనారాయణ, ఎన్‌సిసి ఆఫీసర్ డాక్టర్ కామల్లీ నాయక్, డాక్టర్. డి.నాగన్న, ఇతర అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఇందిరా శాంతి విద్యార్థి నాగరాజును ఊరేగింపుతో ఘనంగా సత్కరించారు. కృష్ణగిరికి చెందిన ఆటో డ్రైవర్ ఎండి అంజనయ్య కుమారుడు నాగరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతూ, ఎన్‌సిసి కాడెట్‌గా కొనసాగుతూ పలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్వహింపబడిన క్యాంపులలో పాల్గొని, బహుమతులను అందుకున్నాడు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎయిర్ కామాండర్ ఆఫీసర్ నర్సింగ్ సైలని, కర్నూలు జిల్లా ఎన్‌సిసి అధికారులు ఈ సందర్భం గా నాగరాజు ను అభినందించారు.

హిందీ భాష దినోత్సవ సంబరాలు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: విద్యార్థులు హిందీ భాష నేర్చుకుని, దానిపై పట్టు సాధిస్తే జాతీయ స్థాయిలో అవకాశాలు అధికంగా ఉంటాయని క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.శ్రీనివాస్ అన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ డిగ్రీ కాలేజీ హిందీ విభాగం అధ్యాపకురాలు ఎం.పార్వతి ఆధ్వర్యంలో జాతీయ హిందీ దినోత్సవం వేడుకలను సిల్వర్ జూబ్లీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ డాక్టర్ జి.శ్రీనివాస్ హాజరై ప్రసంగిస్తూ భాషను ఆధారంగా చేసుకుని మనల్ని ప్రాంతాలుగా విభజించారని, ప్రపంచంలో ఎన్ని భాషలు మాతృభాష ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్లు డాక్టర్ కె.నాగరాజ్ శెట్టి, డాక్టర్ అక్తర్ భాను, డాక్టర్ ఫామీద, డాక్టర్ బి.అనూష, డాక్టర్ బి.వెంకన్న, సిల్వర్ జూబ్లీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై.పక్కీరయ్య పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ పథకం మేళాలకు విశేష స్పందనలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: కర్నూలు నగరంలో అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఎల్ఆర్ఎస్ మేళాలకు విశేష స్పందన లభించిందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం దామోదరం సంజీవయ్య కూడలి, వై జంక్షన్, గుత్తి పెట్రోల్ బంక్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఈ మేళాలలో భారీ సంఖ్యలో పౌరులు, దరఖాస్తుదారులు హాజరయ్యారని పేర్కొన్నారు. మేళాల్లో పాల్గొన్నవారు తమ సందేహాలను నేరుగా అధికారులతో చర్చించి నివృత్తి చేసుకున్నారని, ప్రజలకు దరఖాస్తు అర్హతలు, ప్రోత్సాహకాలు, ప్రయోజనాలు, నష్టాలు, అవసరమైన పత్రాలు, రుసుములు, క్రమబద్ధీకరణకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేస్తూన్నారు. అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణపై ఉన్న అనుమానాలు, సమస్యలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వడం జరిగిందని, ప్రజల నుండి 20 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. పౌరుల సహకారంతో కర్నూలు నగరాన్ని శ్రద్ధగా, క్రమబద్ధంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిసిసి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో రాణించాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : నగరంలోని డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానంలో నిర్వహించిన 19 ఏళ్ల లోపు ఉమ్మడి కర్నూలు జిల్లా జట్ల తైక్వాండో జట్ల ఎంపికలకు ముఖ్య అతిథిగా కర్నూలు సాంఘిక సంక్షేమ కళాశాలల కోఆర్డినేటర్ డా. శ్రీదేవి ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం క్రీడాకారుల ఉద్దేశించి ప్రసంగిస్తూ అత్యుత్తమ క్రీడా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నేరుగా ఉద్యోగాలు కల్పించే వెసలుబాటుని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు క్రీడాకారులను ఉద్దేశించే ప్రసంగిస్తూ చిన్నప్పటి నుంచి క్రీడల సాధన చేయడం అలవాటు చేసుకోవాలని వ్యాయామం తప్పనిసరిగా మన జీవితంలో చర్య కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు నాగశేషులు, సుధాకర్, నర్సప్ప, రాజేశ్వరి, శ్రీనివాసులు, ప్రకాష్, కిరణ్ కుమార్, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



విశాలాంధ్ర - బనగానపల్లె : శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని బనగానపల్లె రూరల్ టౌన్ సిఐలు మంజునాథరెడ్డి ప్రవీణ్ కుమార్‌లు అన్నారు. శుక్రవారం నాడు బనగానపల్లె పట్టణంలోని రూరల్ సీఐ మంజునాథరెడ్డిని టౌన్ సిఐ ప్రవీణ్ కుమార్‌ను, ఎస్సైలు దుగ్గిరెడ్డి, కల్పనలను శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించి ఆహ్వాన పత్రికను ఆర్యవైశ్య సంఘం పెద్దలు ప్రపంచార్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, శ్రీరాముల సుబ్రహ్మణ్యం, నూకల విజయుడు, గాదంశెట్టి వేణుగోపాల్, గుండా రవికుమార్, జక్కు నాగరాజు, సుధీర్ ఎంటర్ప్రైజెస్ అధినేత రోటరీ క్లబ్ అధ్యక్షులు వంక దార వేణు గోపాల్ శెట్టి, నల్లగట్ల వెంకటేశ్వర్లు,కాసుల జంగం శెట్టి, బండారు లలిత ప్రకాష్, సముద్రాల బాల శేషయ్య, సముద్రాల అన్వేష్ కుమార్, శత్రుఘ్నుడు, వంకదార శేష ప్రసాద్, ఇటిక్యాల సాయిరాం, తదితర ఆర్యవైశ్య పెద్దలు కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐలు మంజునాథ రెడ్డి ప్రవీణ్ కుమార్ ఎస్సై దుగ్గిరెడ్డి, కల్పనా మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవ కార్యక్రమాల్లో ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.